# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

గురువారం 25 జాన్ 2026

( టీ మీడియా అనుబంధం )

www.tapasukreeda.com

పేజీలు: 08

ధర: రూ. 6.00


## ఫిఫా వరల్డ్ కప్ 2026:
## గ్రూప్ ధశలో ఉత్కంఠ కొనసాగుతోంది

ఫిఫా వరల్డ్ కప్ 2026లో గ్రూప్ దశ మ్యాచ్‌లు అభిమానులను అలరిస్తున్నాయి. ప్రతి పాయింట్ కీలకంగా మారడంతో జట్లు నాకౌట్ బెర్త్ కోసం తీవ్రంగా పోరాడుతున్నాయి.



### ▶ స్కాట్లాండ్‌కు బ్రెజిల్‌తో కీలక పోరు

గ్రూప్-సీ లో నేడు స్కాట్లాండ్, బ్రెజిల్ జట్లు తలపడనున్నాయి. బ్రెజిల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉండగా, స్కాట్లాండ్‌కు ఈ మ్యాచ్ 'డూ ఆర్ డై'గా మారింది.



### ▶ రోనాల్డో మ్యాజిక్ కొనసాగుతోంది

Cristiano Ronaldo నేతృత్వంలోని పోర్చుగల్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఇటీవల ఉజ్బెకిస్థాన్‌పై 5-0 భారీ విజయంతో పోర్చుగల్ నాకౌట్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకుంది. రోనాల్డో తన నాయకత్వం, గోల్స్‌తో మరోసారి అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నాడు.



## గ్లోబల్ వేదికపై 'బాహుబలి' యానిమేషన్ చిత్రం.. ఫ్రాన్స్ 'అన్నేసీ 2026'లో రాజమౌళి టీమ్ సందడి!






దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, నిర్మాత శోబు యార్లగడ్డ, నిర్మాత ఎస్ఎస్ కార్తికేయ ప్రస్తుతం ఫ్రాన్స్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'అన్నేసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026' లో సందడి చేస్తున్నారు. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి రాబోతున్న భారీ యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' ఈ ఫెస్టివల్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగానికి ఎంపికైంది. గతంలో ఆస్కార్ గెలుచుకున్న Spider-Man: Into the Spider-Verse, Flow వంటి ప్రపంచ ప్రసిద్ధ యానిమేషన్ చిత్రాలు కూడా విడుదలకు ముందు ఈ కేటగిరీలోనే ప్రదర్శితమయ్యాయి. అయితే ఈ WIP సెషన్స్‌లో పాల్గొన్న రాజమౌళి టీమ్ 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక అప్‌డేట్స్‌ను అంతర్జాతీయ ప్రతినిధులకు అందించినట్లు తెలుస్తుంది.

## 'రజనీ 173' మూవీ టైటిల్ 'ధర్మన్'




రజనీకాంత్ హీరోగా శిబి చక్రవర్తి డైరెక్షన్‌లో కమల్ హాసన్ నిర్మాణంలో రూపొందుతున్న చిత్రం నుంచి లేటెస్ట్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీకి 'ధర్మన్: ది డెడ్లీ డాక్టర్' అనే టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఆపరేషన్ థియేటర్‌లో చేతిలో చేతిలో సర్జికల్ సిజర్స్‌తో తలైవా లుక్ అదిరింది. దీని ప్రకారం ఈ చిత్రం మెడికల్ మాఫియా బ్యాక్ డ్రాప్‌లో సాగే క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కబోతున్నట్లు అనిపిస్తుంది. ఈ ఫస్ట్ పోస్టర్‌తో సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

## పాకిస్థాన్‌పై భారత్‌కు ఉత్కంఠ విజయం.. ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో 4-3తో గెలుపు



ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత హాకీ జట్టు మరోసారి తన సత్తా చాటింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో భారత్ 4-3 తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ మొత్తం హోరాహోరీగా సాగగా, చివరి నిమిషాల వరకు రెండు జట్లు గెలుపు కోసం తీవ్రంగా పోరాడాయి. భారత తరపున ఫార్వర్డ్ ఆటగాళ్లు కీలక సమయాల్లో గోల్స్ నమోదు చేసి జట్టుకు ఆధిక్యాన్ని అందించారు. పాకిస్థాన్ కూడా సమర్థవంతమైన ఆటతీరుతో పోటీ ఇచ్చినా, భారత జట్టు సమిష్టి ప్రదర్శన ముందు నిలవలేకపోయింది.

ఈ విజయంతో ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. అలాగే అంతర్జాతీయ హాకీలో పాకిస్థాన్‌పై తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది.

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కడప అమ్మాయి సత్తా.. ప్రపంచ నంబర్ వన్ బౌలర్‌గా శ్రీచరణి రికార్డు!



క్రికెట్ ప్రపంచంలో కడప జిల్లా కీర్తి పతాకం ఎగిరింది. కెరీర్ ప్రారంభించిన కొద్దిరోజులకే అరుదైన మైలురాయిని అందుకొని, సంచలన ప్రదర్శనతో దూసుకుపోతుంది కడపకు చెందిన లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ శ్రీచరణి. అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 బౌలర్స్ ర్యాంకింగ్స్‌లో శ్రీచరణి ప్రపంచ నంబర్ వన్ బౌలర్‌గా అవతరించింది, సరికొత్త చరిత్ర సృష్టించింది. కేవలం 21 ఏళ్ల వయసులోనే ఆమె ఈ అద్భుతమైన ఘనతను సొంతం చేసుకోవడం విశేషం.

## వామ్మో.. వైభవ్ సూర్యవంశీకి రూ.35 కోట్లు? పంత్ ట్రేడ్ డీల్‌తో మారిన లెక్కలు!



తాజాగా జరిగిన రిషభ్ పంత్ ట్రేడ్ డీల్.. ఐపీఎల్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇది కేవలం ఒక స్టార్ ఆటగాడి టీమ్ మార్పు మాత్రమే కాదు. ఇది ఐపీఎల్ మార్కెట్‌లో ఆటగాళ్ల అసలు విలువను తిరిగి అంచనా వేసే ప్రక్రియ మొదలైందనే సంకేతంగా కూడా కనిపిస్తోంది. ఒకప్పుడు రూ.27 కోట్ల రికార్డు ధరకు లక్నో సూపర్ జెయింట్స్ దక్కించుకున్న పంత్, ఇప్పుడు రూ.15 కోట్ల విలువతో తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరడం అందుకు నిదర్శనంగా మారింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పంత్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. తొమ్మిది సీజన్లు ఆ జట్టుకు ఆడటమే కాకుండా, కెప్టెన్‌గా కూడా సేవలందించాడు. అయితే భావోద్వేగాల కంటే ఈ ఒప్పందం వెనుక ఉన్న ఆర్థిక సందేశమే ఇప్పుడు ఎక్కువ చర్చకు దారితీస్తోంది.